ఘనంగా బోనాల పండుగ

బోసం ఎత్తుకున్న ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్

బాన్సువాడ/నస్రుల్లాబాద్/మాచారెడ్డి/దోమకొండ, జూలై 30 : బాన్సువాడలోని ఆరె కటిక సంఘం ఆధ్వర్యంలో, బీర్కూర్‌లో గ్రామస్తుల ఆధ్వర్యంలో బోనాల పండుగను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ పాల్గొన్నారు. నస్రుల్లాబాద్‌లోని వెంకటసాయి పాఠశాలలో పండుగను నిర్వహించారు. పాఠశాల నుంచి బోనాలతో పోచమ్మ, కొచ్చెరు మైసమ్మ ఆలయాలకు వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. మాచారెడ్డి మండల కేంద్రంలోని ఎస్‌కేడీజే పాఠశాలలో, దోమకొండలో బోనాల పండుగను నిర్వహించారు.

గ్రామ గ్రామాన పార్టీ బలోపేతానికి కృషి

బాన్సువాడ, జూలై 30 : కేసీఆర్ జెండా కార్యకర్తలకు అండ అని, రాబోయే రోజుల్లో గ్రామ గ్రామాన బీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని బీఆర్‌ఎస్ నాయకుడు, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ జుబేర్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాల్లో పోటీ చేసి విజయం సాధించేలా ప్రతి కార్యకర్త కృషి చేయాలని పేర్కొన్నారు. కేసీఆర్ బాన్సువాడ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు ఎన్నో నిధులు కేటాయించారని గుర్తు చేశారు. రానున్న ఎన్నికలకు అందరూ సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. వచ్చే నెలలో బాన్సువాడ బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రానున్నట్లు తెలిపారు.

వ్యభిచారం నిర్వహిస్తున్న ముఠా అరెస్టు

కామారెడ్డి రూరల్, జూలై 30 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని దేవునిపల్లిలో ఉన్న ఓ ఇంట్లో వ్యభిచారం నిర్వహిస్తున్న నిర్వాహకురాలిని అరెస్టు చేసినట్లు దేవునిపల్లి ఎస్సై రాజు తెలిపారు. వివరాలోకి వెళ్తే.. పక్కా సమాచారం మేరకు దేవునిపల్లిలోని వ్యభిచార గృహంపై దాడిచేసి ఐదుగురు మహిళలను అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. అనంతరం నిర్వాహకురాలితోపాటు మరో ఇద్దరిని పట్టుకున్నామన్నారు. వీరిని సఖీ కేంద్రానికి తరలించామని, మిగతా ముగ్గురిని విచారిస్తున్నట్లు ఎస్సై వెల్లడించారు.

ప్రతి ఒక్కరూ లక్ష్యంతో ముందుకు సాగాలి

దోమకొండ, జూలై 30 : మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో మంగళవారం పాఠశాలలోని ఇంటర్, 10, 9వ తరగతి విద్యార్థినులకు ఇంపాక్ట్ ట్రైనర్ రమేశ్ చైతన్య మోటివేషన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లక్ష్యంతో ముందుకు సాగాలన్నారు. ఆ లక్ష్యం వ్యక్తిగతంగా, సామాజికంగా మేలు చేసేదిగా ఉండాలని సూచించారు. లక్ష్యం లేని జీవితం తెగిన పోయిన గాలిపటంలా ఉంటుందని చెప్పారు. తనకంటూ లక్ష్యం లేనివారు ఎదుటి వారి లక్ష్యాలకు బానిసలు అవుతారని అన్నారు. అలాగే జీవితంలో ఎలాంటి కఠిన పరిస్థితులు ఎదురైనా ఆత్మస్థైర్యం కోల్పోవద్దని సూచించారు. సమస్యలకు పరిష్కారం వెతికినప్పుడే జీవితంలో విజయం లభిస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ స్వర్ణలత, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు

అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరు

గ్రామ పంచాయతీ సిబ్బంది, ఆశవర్కర్ల ముందస్తు అరెస్ట్

బాన్సువాడ/దోమకొండ/నాగిరెడ్డిపేట/రామారెడ్డి, జూలై 30 : ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు రవీందర్ అన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు తరలివెళ్తున్న ఆశ వర్కర్లు, సీఐటీయూ నాయకులను మంగళవారం ఉదయం ముందస్తు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ.. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని హెచ్చరించారు. అనంతరం పోలీస్‌స్టేషన్ వద్ద నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, రాజు, పల్లవి, లావణ్య, సుమలత, కవిత, వరలక్ష్మి, సక్కుబాయి పాల్గొన్నారు. దోమకొండ మండలంలోని గ్రామ పంచాయతీ కార్మికులు, ఆశ వర్కర్లను అక్రమంగా అరెస్ట్ చేయడం సరికాదని సీఐటీయూ జిల్లా నాయకుడు నాగారపు ఎల్లయ్య అన్నారు. కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్మికులు, ఆశవర్కర్లు పాల్గొన్నారు. హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు తరలివెళ్తున్న నాగిరెడ్డిపేట పంచాయతీ సిబ్బందిని అరెస్టు చేసినట్లు ఎస్సై రాజు తెలిపారు. వారిని సొంత పూచీకత్తుపై వదిలిపెట్టామని చెప్పారు. అరెస్టు చేసిన వారిలో కారోబార్ల సంఘం మండల అధ్యక్షుడు నర్సింహులు, సిబ్బంది సాయిలు, లక్ష్మీనారాయణ, దేవయ్య, శ్రీనివాస్, విఠల్ తదితరులు ఉన్నారు. రామారెడ్డిలో ఆశ కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బందిని పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. సుమారు 28మందిని అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

దోమకొండ పోలీస్ స్టేషన్‌లో కార్మికులు, ఆశవర్కర్లు

నాగిరెడ్డిపేటలోని పోలీస్‌స్టేషన్‌లో గ్రామ పంచాయతీ సిబ్బంది

గంజాయి విక్రయిస్తున్న ముగ్గురి అరెస్టు

భిక్కనూరు, జూలై 30 : గంజాయిని విక్రయిస్తున్న ముగ్గురిని అరెస్టు చేసినట్లు ఎస్సై సాయికుమార్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. భిక్కనూరు మండలం బీటీఎస్ వద్ద సోమవారం ఆదిలాబాద్ జిల్లా బోత్ మండలం సోనాల గ్రామానికి చెందిన నక్కవాల్ హరసింగ్ గంజాయి తీసుకొచ్చాడు. బీటీఎస్ చౌరస్తాలో బీబీపేట్ మండలం తుజాల్‌పూర్‌కు చెందిన బుర్రి రోహిత్‌గౌడ్, యాడారం గ్రామానికి చెందిన వడ్ల వంశీకి గంజాయిని విక్రయిస్తున్నాడు. ముందుస్తు సమాచారం మేరకు వారిని అదుపులోకి తీసుకొని ముగ్గురి నుంచి రూ.3,375 విలువైన 145 గ్రాముల గంజాయి, రెండు ద్విచక్ర వాహనాలు, మూడు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిపై కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా ఇన్‌చార్జి మెజిస్ట్రేట్ సుధాకర్ ఆదేశాల మేరకు 14 రోజుల జ్యుడీషియల్ కస్టడిపై నిజామాబాద్ జైలుకు తరలించినట్లు తెలిపారు.

దుబాయిలో యువకుడి ఆత్మహత్య

మాచారెడ్డి, జూలై 30 : మాచారెడ్డి మండలంలోని బంజపల్లి గ్రామ పరిధిలోని సిక్కులోనిలొద్ది తండాకు చెందిన గుగులోత్ నరేశ్(23) ఉపాధి నిమిత్తం దుబాయి వెళ్లాగా అప్పుల బాధతో మనస్తాపం చెంది సోమవారం ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన నరేశ్ రెండేండ్ల క్రితం ఉపాధి పని కోసం అప్పు చేసి దుబాయి వెళ్లాడు. అక్కడ జీతం తక్కువగా ఉండడం, అక్కడ ఖర్చులు, ఇక్కడ అప్పులు పెరగడంతో మనస్తాపం చెంది రూమ్‌లో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మంగళవారం తమకు అక్కడి నుంచి సమాచారం అందినట్లు తెలిపారు. నరేశ్ మృతదేహాన్ని ఇక్కడికి తెప్పించి తమను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

పరిసరాల పరిశుభ్రత అందరి బాధ్యత

రాంపూర్‌లో మొక్కను నాటుతున్న ఆర్డీవో రాథోడ్ రమేశ్, పాఠశాల సిబ్బంది

ఆర్డీవో రాథోడ్ రమేశ్

బాన్సువాడ, జూలై 30 : పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బాన్సువాడ ఆర్డీవో రాథోడ్ రమేశ్ అన్నారు. మండలంలోని చిన్న రాంపూర్ గ్రామాన్ని మంగళవారం ఆయన ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాలను, రిజిస్టర్లను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు.

ఇంకుడు గుంతలో పడి ఒకరి మృతి

మాచారెడ్డి, జూలై 30 : ఇంకుడు గుంతలో పడి ఒకరు మృతిచెందిన ఘటన పాల్వంచ మండలంలోని ఇసాయిపేట గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. ఎస్సై అనిల్ తెలిపిన వివరాల ప్రకారం.. ఇసాయిపేట గ్రామానికి చెందిన కోలపురం రాజు(35) తన తండ్రి రాజయ్యతో కలిసి సోమవారం గ్రామశివారులోని గుడ్డెలుగుట్టకు బర్రెలను మేపడానికి వెళ్లారు. తిరిగి సాయంత్రం పూట తండ్రి ముందుగా ఇంటికి వెళ్లాడని, వెనకాలే వస్తున్నాడనుకున్న కొడుకు ఇంటికి రాకపోవడంతో గుట్టవద్ద రాత్రి గాలించారు. ఇంకుడు గుంతలో పడ్డాడని ఫిట్స్ రావడంతో రాజు మృతి చెందినట్లు ఎస్సై వివరించారు. తండ్రి రాజయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా వైద్యశాలకు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

రుణ మాఫీపై సంబురాలు

రాహుల్‌గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న పోచారం, కాసుల

బాన్సువాడ/నాగిరెడ్డిపేట, జూలై 30 : రైతు రుణమాఫీ మలివిడుత రూ.లక్షా 50 వేల నిధులను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాన్సువాడలోని ఎమ్మెల్యే పోచారం స్వగృహంలో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాహుల్ గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటాలకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర ఆగ్రో ఇండస్ట్రీస్ కార్పొరేషన్ చైర్మన్ కాసుల బాల్‌రాజ్ క్షీరాభిషేకం చేశారు. అనంతరం నియోజకవర్గంలోని బాన్సువాడ, బీర్కూర్, రుద్రూర్, కోటగిరి, పొతంగల్, వర్ని, చందూర్, మోస్రా మండలాల్లోని 187 మంది లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను వారు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గంగాధర్, డాక్టర్ అంజిరెడ్డి, ఎజాస్, శ్రీధర్, మోహన్‌నాయక్, శ్రీనివాస్, ఉదయ్ గుప్తా, శంకర్, సాయిరెడ్డి, ఎజాస్‌ఖాన్, శంకర్ పటేల్, శంకర్ తదితరులు పాల్గొన్నారు. నాగిరెడ్డిపేటలో కాంగ్రెస్ నాయకులు, రైతులు సంబురాలు చేసుకున్నారు. పటాకులు కాల్చారు.

బీబీపేట్, నాగిరెడ్డిపేటలో..

బీబీపేట్/నాగిరెడ్డిపేట, జూలై 30 : సీఎం రేవంత్‌రెడ్డి రుణ మాఫీ ప్రక్రియను ప్రారంభించడంతో రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని రైతులు, నాయకులు వీక్షించారు. బీబీపేట, నాగిరెడ్డిపేటలోని రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రైతులు, నాయకులు పాల్గొన్నారు. నాయకులు లక్ష్మణ్ ఠాగూర్, ఇమామ్, కిష్టయ్య, సాయిబాబాగౌడ్, శేఖర్, గణేశ్‌గౌడ్, ఏఈవో నిఖిత తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారం కిట్లు అందజేత

కామారెడ్డి, జూలై 30 : పట్టణంలోని రాజీవ్‌నగర్‌లో ఉన్న అంగన్‌వాడీ సెంటర్-2లో 25 మంది గర్భిణులు, బాలింతలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పౌష్టికాహారం కిట్లను అందజేశారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు రాజనర్సింహారెడ్డి సెక్రెటరీ సత్యనారాయణ, కోశాధికారి కృష్ణహరి, కాశీనాథం, శంకర్, భాస్కర్, సుధాకర్‌రావు, అంగన్‌వాడీ టీచర్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

టీయూలో జాబ్ మేళా

భిక్కనూరు, జూలై 30 : తెలంగాణ విశ్వ విద్యాలయం దక్షిణ ప్రాంగణంలో ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ సెల్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ జియో ఇన్ఫర్మేటిక్స్ విభాగం సంయుక్తంగా మంగళవారం జాబ్ మేళాను నిర్వహించారు. ఇందుకోసం 35 మంది రిజిస్టర్ చేసుకోగా తొమ్మిది మంది ఎంపియ్యారు. వీరిని రిజిస్ట్రార్ యాదగిరి, ప్రిన్సిపాల్ సుధాకర్ గౌడ్, జియో ఇన్ఫర్మేటిక్స్ హెడ్ కవిత అభినందించారు.

విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

బొల్లారం ఉన్నత పాఠశాలలో ప్రార్థనలో పాల్గొన్న డీఎల్పీవో సురేందర్

డీఎల్పీవో సురేందర్

నాగిరెడ్డిపేట, జూలై 30: విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని డీఎల్పీవో సురేందర్ ఉపాధ్యాయులను హెచ్చరించారు. మండలంలోని బొల్లారం, జప్తిజాన్కంపల్లి, పల్లెబొగుడ తండా గ్రామాలను ఆయన మంగళవారం సందర్శించారు. బొల్లారం ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి ప్రార్థనలో పాల్గొన్నారు. విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. వారు సరైన సమాధానం చెప్పకపోవడంతో ఉపాధ్యాయుల తీరుపై అసహనం వ్యక్తంచేశారు. హెచ్‌ఎం భాస్కర్‌రెడ్డి గైర్హాజరు కావడంపై ఉపాధ్యాయులను ప్రశ్నించారు. విధులను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రం కేంద్రాన్ని తనిఖీ చేశారు. జప్తి జాన్కంపల్లి, పల్లెబొగుడతండాల్లోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, పారిశుద్ధ్య పనులను తనిఖీ చేశారు. ఆయన వెంట పంచాయతీ కార్యదర్శులు సంతోష్, అనిత తదితరులు ఉన్నారు.

రహదారిపై చెత్త వేస్తే జరిమానా తప్పదు

ఎంపీడీవో నరేశ్

లింగంపేట, జూలై 30: మండల కేంద్రంలోని ప్రధాన రహదారిపై దుకాణాల యజమానులు చెత్త వేస్తే జరిమానా విధిస్తామని ఎంపీడీవో నరేశ్ అన్నారు. లింగంపేటలోని ప్రతి దుకాణాన్ని సందర్శించిన ఎంపీడీవో.. వ్యాపారులకు పలు సూచనలు చేశారు. చెత్తను రహదారులపై వేయడంతో ఈగలు, దోమలు వ్యాప్తి చెంది వ్యాధులు ప్రబలుతున్నాయని తెలిపారు. ప్రతి దుకాణంలో చెత్త బుట్ట ఏర్పాటు చేసుకోవాలని, పోగైన చెత్తను ట్రాక్టర్ వచ్చిన సమయంలో వేయాలని సూచించారు. ఎంపీడీవోవెంట ఎంపీవో మలహరి, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్‌కుమార్, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

బుంగను పూడ్చివేసిన అధికారులు

బుంగను పూడ్చివేయిస్తున్న నీటిపారుదల శాఖ అధికారులు

నమస్తే తెలంగాణ ఎఫెక్ట్

లింగంపేట, జూలై 30: మండలంలోని నల్లమడుగు గ్రామ న్యాలమత్తడి కాలువకు పడ్డ బుంగను నీటిపారుదల శాఖ అధికారులు మంగళవారం పూడ్చివేయించారు. నమస్తే తెలంగాణ దిన పత్రికలో 'న్యాలమత్తడి కాలువకు బుంగ.. నీరంతా వృథా' అనే శీర్షికతో మంగళవారం వార్త ప్రచురితం కావడంతో నీటి పారుదల శాఖ అధికారులు స్పందించారు. కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆదేశాల మేరకు నీటి పారుదల శాఖ అధికారులు బుంగ పడ్డ ప్రాంతంలో ఇసుక సంచులు వేసి నీరు వృథాగా పోకుండా అరికట్టారు. మత్తడి మరమ్మతుల కోసం గత బీఆర్‌ఎస్ ప్రభుత్వం రెండు లక్షల రూపాయలు మంజూరు చేసిందని నీటి పారుదల శాఖ డీఈఈ వెంకటేశ్వర్లు తెలిపారు. కాగా పనులు చేపట్టడానికి ఎవరూ ముందుకు రాలేదన్నారు.

ప్రహరీ నిర్మాణ పనులు ప్రారంభం

ప్రహరీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న అధికారులు

లింగంపేట, జూలై 30: మండల కేంద్రంలోని పురాతన కట్టడమైన నాగన్న బావి వద్ద ప్రహరీ నిర్మాణ పనులను మంగళవారం ప్రారంభించారు. గతంలో కామారెడ్డి కలెక్టర్‌గా పని చేసిన జితేశ్ వీ పాటిల్ ఇన్ఫోసిస్ సంస్థ సహకారంతో బావిని అభివృద్ధి చేశారు. ఈ నెల 18వ తేదీన ప్రస్తుత కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ నాగన్న బావిని సందర్శించారు. బావి చుట్టూ రహదారి నిర్మాణం, విద్యుత్ దీపాలంకరణ చేపట్టి పర్యాటక కేంద్రంగా మార్చాలని అధికారులను ఆదేశించారు. ఈ మేరకు పంచాయతీ రాజ్ డీఈఈ గిరి బావి చుట్టూ ప్రహరీ నిర్మాణ పనులకు మార్కింగ్ చేశారు. ప్రహరీ నిర్మాణ అనంతరం విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయనున్నట్లు డీఈఈ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో నరేశ్, ఎంపీవో మలహరి, పంచాయతీ కార్యదర్శి శ్రవణ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నారాగౌడ్, నరేశ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధితోనే దేశాభివృద్ధి

ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు

ఎల్లారెడ్డి రూరల్, జూలై 30: పల్లెలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందినట్లు అని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్‌మోహన్‌రావు అన్నారు. సోమవారం రాత్రి ఆయన అసెంబ్లీలో మాట్లాడారు. గ్రామాల్లో తలసరి ఆదాయం పెరగడం లేదన్నారు. డిగ్రీ పాసైన గ్రామీణ విద్యార్థులకు ఎలాంటి ఉపాధి లభించడం లేదని తెలిపారు. సీఎం రేవంత్‌రెడ్డి స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసి, నిపుణులను తయారు చేసేందుకు ప్రణాళికలు తయారు చేయడం అభినందనీయమన్నారు. కేవలం హైదరాబాద్ అభివృద్ధి చెందితేనే బంగారు తెలంగాణ కాదని, పల్లెలు సైతం అభివృద్ధి చెందాలని కోరారు. రాష్ట్రంలోని 65 ఐటీఐలను టాటా కంపెనీతో కలిసి అభివృద్ధి చేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. గల్ఫ్ దేశాల్లో సుమారు 15లక్షల మంది తెలంగాణవాసులు పనిచేస్తున్నారని, అక్కడి నుంచి రెండు వేల శవ పేటికలు వచ్చాయని, అవి ఎలా వస్తున్నాయని అడిగే వారే లేరన్నారు.

విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలి

లింగంపేట, జూలై 30: ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులను పరీక్షలకు సన్నద్ధం చేయాలని నోడల్ అధికారి షౌకత్ అలీ సూచించారు. మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన కాంప్లెక్స్ సమావేశంలో ఆయన మాట్లాడారు. నవంబర్‌లో 3,6,9 తరగతుల విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని తెలిపారు. తెలుగు, ఇంగ్లిష్, గణితం, పరిసరాల విజ్ఞానం తదితర విషయాల్లో విద్యార్థులకు పరిజ్ఞానం పెంపొందించాలని సూచించారు. బాలికల ఉన్నత పాఠశాల హెచ్‌ఎం శోభారాణి, రిసోర్స్ పర్సన్లు రాములు, దామోదర్, మాధురి తదితరులు పాల్గొన్నారు.

ఏఎంసీ మాజీ చైర్మన్‌కు స్వాగతం

ఏఎంసీ మాజీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి దంపతులకు స్వాగతం పలుకుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

నాగిరెడ్డిపేట, జూలై 30: ఎల్లారెడ్డి ఏఎంసీ మాజీ చైర్మన్, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు ప్రతాప్‌రెడ్డి దంపతులు మంగళవారం స్వదేశానికి వచ్చారు. దీంతో నాగిరెడ్డిపేట మండల బీఆర్‌ఎస్ నాయకులు వారిని విమానాశ్రయంలో కలిసి స్వాగతం పలికారు. ప్రతాప్ రెడ్డి – విమల దంపతులు మూడు నెలల క్రితం అమెరికాలో ఉంటున్న తమ కుమారుడి వద్దకు వెళ్లారు. మంగళవారం వచ్చారు. స్వాగతం పలికిన వారిలో బీఆర్‌ఎస్ నాయకులు, మాజీ ఎంపీపీ వినీతా దుర్గారెడ్డి, గోలిలింగాల మాజీ సర్పంచ్ మురళి, ఎంపీటీసీ సభ్యుడు మాధవీ సంతోష్‌గౌడ్, నారాయణ ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

పాస్‌పోర్ట్ పోయినది

★ TAYYABAA W/o.SUEAD SYED RASHEED R/o.H.No.10-11-51, నాగారం, డ్రైవర్స్ కాలనీ, నిజామాబాద్ నా యొక్క పాస్‌పోర్ట్ నెం. K9180705 గలది. ఇంటి నుండి హైదరాబాద్ రోడ్‌కు ఆటోలో వెళ్ళుతుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైన దొరికినచో సంప్రదించగలరు. సెల్: 8374922117

NTZ-340228

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే. ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ఎల్లారెడ్డి డిప్యూటీ డీఎంహెచ్‌వోకు సన్మానం

డిప్యూటీ డీఎంహెచ్‌వోను సన్మానిస్తున్న వైద్యసిబ్బంది

ఎల్లారెడ్డి, జూలై 30: ఎల్లారెడ్డి డిప్యూటీ డీఎంహెచ్‌వోగా పనిచేసిన శోభారాణి మల్కాజ్‌గిరికి బదిలీ అయ్యారు. దీంతో ఎల్లారెడ్డిలో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎల్లారెడ్డి ఆరోగ్యశాఖ సిబ్బంది ఆమెకు శాలు వా కప్పి ఘనంగా సత్కరించారు. ఆమె సేవలు కొనియాడారు. మత్తమాల పీహెచ్‌సీ వైద్యుడు శరత్ పాల్గొన్నారు.

రామారెడ్డిలో వైద్య సిబ్బందికి..

రామారెడ్డి, జూలై 30: రామారెడ్డిలోని ప్రాథమిక వైద్యశాల పరిధిలోని పలు గ్రామాల్లో పనిచేసిన ఆరుగురు ఏఎన్‌ఎంలు, వైద్య సిబ్బంది ఇటీవల వదిలీ అయ్యారు. దీంతో వారిని రామారెడ్డి మెడికల్ ఆఫీసర్ సురేశ్‌కుమార్ ఆధ్వర్యంలో తోటి సిబ్బంది మంగళవారం సన్మానించి జ్ఞాపికలను అందజేశారు.

బిచ్కుందలో అన్నదానం

బిచ్కుంద, జూలై 30: లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బాబూరావు పుట్టిన రోజు వేడుకలను బిచ్కుందలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ భూమి ఆధ్వర్యంలో దత్తానగర్‌లో నిరుపేదలకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ రీజియన్ సెక్రెటరీ డాక్టర్ ఓంప్రకాశ్, క్లబ్ బిచ్కుంద అధ్యక్షుడు బస్వరాజ్, కార్యదర్శి బాలాజీ, క్లబ్ బాధ్యులు గౌస్, ప్రభాకర్, బొమ్మల లక్ష్మణ్, సాయి, శివ తదితరులు పాల్గొన్నారు.

బోరుమోటర్ల దొంగలు అరెస్ట్

పది కిలోల రాగి తీగలు, 40 సెంట్రింగ్ డబ్బాలు స్వాధీనం

నస్రుల్లాబాద్, జూలై 30: బీర్కూర్‌లో ముగ్గురు బోరుమోటర్ల దొంగలను పట్టుకున్నట్లు సీఐ సత్యనారాయణ గౌడ్ మంగళవారం తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. బీర్కూర్‌కు చెందిన ఏడుకొండలు, షేక్ పాషా, నస్రుల్లాబాద్ మండలం సంగెం గ్రామానికి చెందిన ముగ్గురిని అరెస్టు చేశామన్నారు. బీర్కూర్‌కు చెందిన సాయిలు, గణేశ్ పరారీలో ఉన్నారని తెలిపారు. కొన్ని నెలలుగా బీర్కూర్, నస్రుల్లాబాద్, కోటగిరి మండలాల్లో వ్యవసాయ బోరు మోటర్లు, రాగి తీగలను దొంగలించారన్నారు. బీర్కూర్‌లోని ఒక పాత ఇనుప సామన్ల దుకాణం వద్ద సోమవారం వాటిని విక్రయించే సమయంలో పోలీసులు పట్టుకొని విచారించగా దొంగతనాలు చేసినట్లు ఒప్పుకున్నారని తెలిపారు. వారి వద్ద నుంచి బోరుమోటర్లు, 10 కిలోల రాగి తీగలు, 40 సెంట్రింగ్ డబ్బాలను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. కేసు నమోదు చేసుకొని, కోర్టులో హాజరు పరిచి, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కారాగారానికి తరలించినట్లు తెలిపారు. సమావేశంలో ఎస్సై రాజశేఖర్, సిబ్బంది సంగమేశ్వర్ ఉన్నారు.

జగదాంబ తండాలో వర్షానికి కూలిన ఇండ్లు

లింగంపేట, జూలై 30: మండలంలోని జగదాంబ తండాలో రెండు నివాస గృహాలు కూలిపోయినట్లు తండావాసులు మంగళవారం తెలిపారు. వారం రోజులుగా కురుస్తున్న వర్షాలతో తండాకు చెందిన రమావత్ శ్రీనివాస్, మున్నీ ఇండ్లు కూలిపోయాయని చెప్పారు. కూలీ పని చేసుకొని జీవనం సాగించే వారి ఇండ్లు కూలిపోవడంతో రెండు కుటుంబాలకు చెందిన సుమారు 14మంది నిరాశ్రయులయ్యారని తెలిపారు. బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని తండావాసులు కోరారు.

భగవద్గీత పుస్తకాల పంపిణీ

లింగంపేట, జూలై 30: మండలంలోని ముంబాజీపేట పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాల్లో మంగళవారం భగవద్గీత పుస్తకాలను పంపిణీ చేసినట్లు గిరిజన యువకుడు నరేశ్ నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. యువతలో ఆధ్యాత్మిక చింతన కలిగించడానికి తన వంతుగా పుస్తకాలు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ గీత పఠించాలని సూచించారు. 40 మందికి పుస్తకాలను అందజేశాడు. ఆయన వెంట వడ్ల సంపత్ తదితరులు ఉన్నారు.

హాజీపూర్‌లో ఘనంగా సీత్లా పండుగ

ఎల్లారెడ్డి, జూలై 30: ఎల్లారెడ్డి మండలంలోని హాజీపూర్ గ్రామంలో మంగళవారం సీత్లా పండుగను గ్రామస్తులు ఘనంగా జరుపుకొన్నారు. ఆషాఢమాసంలో ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని ఈ సందర్భంగా గ్రామ పెద్దలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపెద్దలు హరిసింగ్ నాయక్, లాలూ నాయక్, కిషన్ నాయక్, దూప్యా నాయక్, భిక్యానాయక్, రామ్‌చంద్ నాయక్, ఫకీరా నాయక్, సర్దార్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.